రైతులు సద్వినియోగం చేసుకోవాలి

డీసీఎంఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంజిరెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 8 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉత్తమరైతు మొద్దు అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డీసీఎంఎస్‌లో ఆయన వ్యవసాయాధికారులు, డీసీఎంఎస్ సిబ్బందితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి నిరంతరం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు నామినేషన్ వేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 8 : బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ దాఖల సందర్భంగా పెద్ద ఎత్తున జనసమీకరణ చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన నామినేషన్‌ను ఆయన సతీమణి దాఖలు చేయగా, గురువారం ఆయన అధికారికంగా నామినేషన్ వేయనున్నారు.

BEFORE THE II ADDL SENIOR CIVIL JUDGE & MACT AT MANGALURU. D.K

Between: M.V.C No.1525/2018
Mr.Shivanand..... Petitioner/Applicant
And
Mr. Katasani Durga Reddy and another ..... Respondent/ Opponents
To,
Mr. Katasani Durga Reddy
R/a H.No.1-1-1/14, CCI Colony,
Behind St. Maries School,
Tandur, Telangana, ... Opponent
K.V.Rangreddy, Andhra Pradesh

NOTICE

Please take notice that Petitioner's has filed the above case against you claiming compensation for the injuries sustained by him in a motor vehicle accident. The above case now stands posted to 27/11/2023 at 11.00 am for your appearance. You may appear before this Hon'ble Court either in person or by a duly authorized pleader on above said date & time failing which case will be heard & determined exparte.

Given under my hand and seal of Court on this day of 31/10/2023 at Mangalore.

(By order of the Court)
Mangalore
26.10.2023
Sd/- Advocate of Petitioner (A.D Bhandary)
Sd/- Senior Shirestadar(admin) Court of senior civil judge & JMFC Mangalore

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: CHEVELLA
OS. NO.475 OF 2023

BETWEEN:
1) Eltepu Ramulu & others S/o. Eltepu Mallaiah, aged 55 years Occ:agriculture R/o. 1-59 Dhamarlapally, Shabad Mandal, Ranga Reddy District - 509217 ....Plaintiffs
And
2) All Concerned ...Defendants

SUIT SUMMONS

Please take notice that, the Plaintiff filed the above suit for declaration of legalheirs of late Eltepu Mallaiah.sy. no.222 to extent of 0- 04gts in sy.no.225 to extent of 0-19gts in sy. no.226 to extent of 0-16gts.in sy. no.227 to extent of 0-15gts in Dhamarlapally village, shabad mandal, Ranga Reddy. Now, the suit is posted on 10.11.2023 at 10.30 a.m. before the Junior Civil Judge at Chevella. If anybody claims/interests be present either in person or through Advocate. In case failure to appear before the above Hon'ble court on the said date and time matter will heard ex-parte.

(By Order of the Hon'ble Court)
Sd/- M. KESHAVA KRISHNA, P. RAJASHEKAR, Advocates
H No.1-3-445/47 Kavadiguda, Hyderabad .Cell No:8374410520

యాచారం: నందివనపర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

పెద్దఅంబర్‌పేట : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గడపగడపకూ గులాబీ దళం

యాచారం, నవంబర్ 8 : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉదయశ్రీ, ఎంపీటీసీ రజిత, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పంది సుధాకర్, వెంకటయ్య, మహేందర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

పెద్దఅంబర్‌పేట : మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణరెడ్డి కోరారు. మున్సిపాలిటీ 23వ వార్డు పరిధి పెద్ద అంబర్‌పేటలోని సాయికుటీర్, మైత్రికుటీర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్త కాలనీలపై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఎన్నో మౌలిక వసతులు కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ సత్తార్, పిల్లి నగేశ్, బాలకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొంగరకలాన్‌లో

ఆదిబట్ల : మంచి చేసిన మన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు గోపగల్ల బాబు అన్నారు. కొంగరకలాన్ గ్రామంలో 6వ వార్డు కౌన్సిలర్ కోల నాగేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి పెద్ద ఎత్తున వలసలు

మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అనాజ్‌పూర్ గ్రామస్తులు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 8 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువజన సమాఖ్య ఉపాధ్యక్షుడు అంకుష్‌ముదిరాజ్, శ్రావణ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు కావాల్సింది అభివృద్ధి, సంక్షేమ పథకాలేనన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేని సంక్షేమ పథకాలు, చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతున్నదన్నారు. కేవలం ఓట్ల కోసమే వచ్చే కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని సూచించారు. నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసేవకే అంకితమైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి కోరుకునే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీవన్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పారు

మాట్లాడుతున్న జొన్నాడ రాంరెడ్డి

తుర్కయాంజాల్, నవంబర్ 8 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేకపోవడంతో ఆ పార్టీ అభ్యర్థి ఓటమి ఖరారు కావడంతో నాయకులు అవలంబిస్తున్న తీరు ఓటర్లకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి సూర్యసాయి నగర్ కాలనీలో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చేస్తున్న క్రమంలో పలువురు కాలనీ వాసులు తమ కాలనీకి చెందిన పార్కు సమస్యను స్థానిక కౌన్సిలర్‌కు తెలియజేశారు. ఈ క్రమంలో కాలనీ అధ్యక్షుడు జొన్నాడ రాంరెడ్డి, కాలనీ వాసులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశంకు కాంగ్రెస్ అభ్యర్థి బలవంతంగా ఆ పార్టీ కండువాలను కప్పి.. పార్టీలో చేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దీంతో వెంటనే తేరుకున్న జొన్నాడ రాంరెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యను స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగా.. అదే సమయంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తమ అభిప్రాయాలను తెలుసుకోకుండా బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేరారు అని ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు.

ఘనంగా మహాపూర్ణాహుతి

వందలాదిగా తరలివచ్చిన భక్తులు

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 08: షాద్‌నగర్ పట్టణంలో శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానందస్వామిజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ కాలచక్రం అయుతచండీ మహాయాగం మహాపూర్ణాహుతి బుధవారం వేదమంత్రోచ్ఛరణలతో వైభవంగా జరిగింది. అంతకు ముందు మహాయాగం సమీపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. విశ్వకల్యాణం కోసం, ప్రజల క్షేమం కోసం చేపట్టిన మహాయాగానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. మహాయాగం వద్ద ఏర్పాటు చేసిన శివలింగానికి భక్తులు అభిషేకాలను నిర్వహించడంతో పాటు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం వంసతోత్సోవం నిర్వహించడం ద్వారా మహాయాగం ముగుస్తుందని భక్తులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానందస్వామిజీ వద్ద భక్తులు